జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం 22 నవంబర్ 2026 పేజీలు : 8

పండుగల వేళ వలస విలేకరుల హడావుడి

ప్రభుత్వ శాఖల అధికారులకు వరుస ఫోన్లు.. ఒత్తిళ్లతో ఇబ్బందులు

పండుగలు, నూతన సంవత్సర వేళల్లోనే మాత్రమే ప్రత్యక్షం

అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి.. మండల ప్రజల డిమాండ్



ముదిగొండ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) మండలంలో పండుగలు, నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తే కొందరు వలస విలేకరుల హడావుడి మొదలవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాదంతా ప్రజా సమస్యలను - మిగతా2లో

జిల్లా అభివృద్ధి ప్రణాళికను పకడ్బందీగా

రూపకల్పన చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

విశాలమైన ఆర్థిక వ్యవస్థ,మెరుగైన ఆదాయం,సుసంపన్నమైన భవిష్యత్ దిశగా ఖమ్మం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

2028 నాటికి తలసరి ఆదాయం రూ. 5 లక్షలు, 2033 నాటికి రూ.10 లక్షలకు పెంచే లక్ష్యంతో కార్యాచరణ

ప్రతి శాఖకు నిర్దిష్ట లక్ష్యాలు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు . శనివారం కలెక్టరేట్ సమావేశ - మిగతా2లో



ప్రతి కుటుంబానికి భరోసా
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

ఎంతో ప్రయోజనకరం

సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్,ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శనివారం ఖమ్మం నగరంలో ప్రతి డివిజన్లలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో జరుగుచున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంలి నమోదు శిబిరాలను సందర్శించిన సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ మరియు ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యం డి ఖాదర్ బాబా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి - మిగతా4లో

చివరి తడి కోసం

సీతారామ జలాలు విడుదల

రైతుల అభ్యర్థనపై తక్షణమే స్పందించి నీటి విడుదలకు ఆదేశాలు

వైరా--ఏన్కూరు, అన్నపురెడ్డిపల్లి, రామచంద్రపురం మేజర్ కాలువలకు గోదావరి జలాలు

ఆదివారం నాటికి మేజర్ కాలువలకు చేరుకోనున్న సాగునీరు





ఖమ్మం
ప్రతినిధి ప్రజా జ్యోతి

పంటలు ఎండిపోకుండా చివరి తడి అందించి ఆదుకోవాలంటూ రైతులు చేసిన విజ్ఞప్తిపై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు. ప్రస్తుతం పంటలు కీలక దశలో ఉన్నాయని, చివరి తడి అందకపోతే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సాగునీటి అవసరాన్ని వివరించి, వెంటనే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. రైతుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించిన - మిగతా5లో

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

సిబ్బంది పనితీరుపై సమీక్ష.. ప్రజా భద్రతకు పెద్దపీట వేయాలని ఆదేశం

జిల్లా అభివృద్ధి ప్రణాళిక ను పకడ్బందీ గా రూపకల్పన చేయాలి

-మొదటిపేజీ తరువాయి

మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖ తమ లక్ష్యాలను స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలుగా విభజించుకుని,నిర్దేశిత గడువులోగా వాటి సాధనకు పక్కా కార్యాచరణతో ఉండాలన్నారు. వ్యవసాయ,అనుబంధ రంగాలతో పాటు విద్యుత్, పునరుత్పాదక ఇంధన, తాగునీటి రంగాల అభివృద్ధి లక్ష్యాలపై చర్చించారు. వ్యవసాయ రంగంలో భాగంగా 2032 మార్చి నాటికి రైతుల నికర ఆదాయాన్ని 15 శాతం మేర పెంచడం, 5 వేల ఎకరాల్లో లాభదాయక సాగు పద్ధతులను విస్తరించడం, డ్రోన్ల వినియోగం, యాంత్రీకరణ ప్రణాళిక చేయాలన్నారు. ఉద్యానవన శాఖ పరిధిలో ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు డ్రిప్ ఆటోమేషన్ పెంచాలని, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 2030 నాటికి పశువుల్లో గాలికుంటు, పీపీఆర్, రేబిస్ వ్యాధుల పూర్తి నిర్మూలన, 4 వేలకు పైగా పశువుల షెడ్ల నిర్మాణం, పశుగ్రాస క్షేత్రాల అభివృద్ధి, మత్స్య శాఖ ద్వారా చెరువుల అభివృద్ధి, ఆధునిక మత్స్య మార్కెట్ల నిర్మాణం, మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలో నిరంతరాయ,నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం నూతన 33/11 కేవీ సబ్-స్టేషన్ల నిర్మాణం, ఓవర్‌లోడ్ ఫీడర్ల విభజన, భూగర్భ కేబుల్ పనులు, వినియోగదారుల ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు.టీజీరెడ్కో ద్వారా పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, మోడల్ సోలార్ గ్రామాల పథకాల కింద సోలార్ రూఫ్‌టాప్‌లు,వ్యవసాయ సోలార్ పంపుసెట్లు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని



సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చేతిపంపులు, పైప్‌లైన్ల మరమ్మతులు, నూతన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణ కార్యాచరణ కు కలెక్టర్ సూచించారు.సెర్ప్ శాఖ పరిధిలో జిల్లాలో మహిళలను స్వయం సహాయక సంఘాల్లో భాగస్వాములను చేయడం, వారిలో సగం మందిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపొందించడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఉదాహరణగా తెలిపారు.సాగునీటి శాఖ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందించడం, జాతీయ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమల వల్ల కలిగే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై శాఖల వారీగా లక్ష్యాలు రూపొందించాలని అన్నారు.

జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.?2028 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5 లక్షలకు, 2033 నాటికి రూ.10 లక్షలకు పెంచే లక్ష్యంతో శాఖల వారీగా



కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. 2033-34 నాటికి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చెందిన జిల్లాగా ప్రకటించే స్థాయికి తీసుకెళ్లేందుకు సమన్వయంతో పని చేయాలని అన్నారు.లక్ష్యాలను నిర్దేశించుకోవడమే కాకుండా వాటి సాధనకు అవసరమైన వనరులు, చేపట్టాల్సిన పనులు, అమలు చేయాల్సిన విధానం, నిర్దిష్ట కాలపరిమితులను స్పష్టంగా పేర్కొనాలని అన్నారు. జిల్లా అభివృద్ధిలో అన్ని రంగాల సమతుల్య వృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి రంగానికి సంబంధించి అవసరమైన గణాంకాలను సేకరించి విశ్లేషణ ఆధారంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.అంతకుముందు కలెక్టర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష చేశారు. ప్రజల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తు తిరస్కారంపై కారణాలతో సహా దరఖాస్తుదారునికి వ్రాతపూర్వకంగా తెలిపాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు,ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్,ఎంపిడిఓ లు,తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధక్షేత్రం వద్ద ఎన్టీఆర్ఐ సర్వే ప్రారంభం,

పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్.కె. అర్జున్ రావు.

నేలకొండపల్లి, నవంబర్ 21 ప్రజా జ్యోతి: బౌద్ధక్షేత్రం పరిసరాలలో పురాతన కట్టడాలు, స్థూపం చారిత్రక ఆనవాళ్లు ను గుర్తించేందుకు చేపట్టిన ఎన్టీఆర్ఐ సర్వే ను పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్రావు శనివారం ప్రారంభించారు. సర్వే బృందం బౌద్ధక్షేత్రం తో పాటు, బైరాగి గుట్ట తదితర ప్రాంతాలలో సర్వే చేపట్టారు. నేషనల్ జియోగ్రఫీ రీసెర్స్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ (ఎన్టీఆర్ఐ) బృందం ప్రతినిధి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్.సక్రం బృందం సర్వే చేపట్టింది. క్షేత్ర పరిసరాలలో కట్టడాలు, చారిత్రక ఆనవాళ్లు, భూమి విస్తీరణం, బౌద్ధులు" నివాసం, వారు వినియోగించిన వస్తువులు తదితర చారిత్రక ఆనవాళ్లు వెలుగులోకి రానున్నాయి. ఎన్టీఆర్ బృందం 400 కెపాసిటి కలిగిన మరియు 200 కెపాసిటీ కలిగిన ఆత్యాధునిక యంత్రాలతో భూమిని 'స్కానింగ్ చేస్తున్నారు. దాదాపు 6 నుంచి 20 మీటర్ల లోతు వరకు భూమిలో ఉన్న చారిత్రక ఆనవాళ్లును గుర్తించనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఐ సర్వే బృందం కు డైరెక్టర్ పలు సూచనలు,సలహాలు అందించారు.





ఈ సందర్భంగా డైరెక్టర్ అర్జున్రావు మాట్లాడారు....చారిత్రక ఆనవాళ్ల కోసమే ఎన్టీఆస్ఐ సర్వే ను చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే పూర్తి చేసిన తరువాత, ఎన్టీఆర సర్వే బృందం ఇచ్చిన డాక్యూమెంట్ ఆధారంగా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు పురావస్తు శాఖ తవ్వకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సర్వే కు సంబంధం లేకుండానే మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్.పి.నాగరాజు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, పురావస్తు శాఖ ఏడి గంగాదేవి, మల్లు, ఎన్ఆర్ఐ స్కాలర్స్ సంతోష్, రమేష్, జేఈ. శంకర్, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఎనిర్వాల్ గ్రీన్వే సంస్థ చైర్మన్ దుద్దెల రవికుమార్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తిని కాపాడిన చింతకాని రైల్వే సిబ్బంది

మానవత్వమే ముందుగా.. విధి నిర్వహణలోనే మరో ప్రాణానికి రక్షణ

ప్రయాణికులను గమ్యానికి చేర్చడమే కాదు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన రైల్వే సిబ్బంది

చింతకాని నవంబర్ 21ప్రజాజ్యోతి : రైల్వే సిబ్బంది అప్రమత్తత ఓ నిండు ప్రాణాన్ని కాపాడింది. విధి నిర్వహణలో భాగంగా రైల్వే ట్రాక్‌ను పరిశీలిస్తున్న సిబ్బంది మానవత్వాన్ని చాటుతూ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు. శనివారం 21-11-2026 న వరంగల్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న రైలులో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి 35 కిందపడి తలకు తీవ్ర గాయాలై ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితిని చింతకాని రైల్వే సిబ్బంది గుర్తించారు. వెంటనే స్పందించిన సిబ్బంది రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో పాటు అత్యవసర సేవలైన 108కు సమాచారం అందించారు. క్షతగాత్రుడికి సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టి ప్రాణాపాయ పరిస్థితి నుంచి బయటపడేలా కీలకంగా వ్యవహరించారు.రైల్వేలో విధులు అంటే కేవలం ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం మాత్రమే కాదు.. ప్రమాదాలు, అత్యవసర



పరిస్థితులు ఎదురైనప్పుడు క్షణాల్లో స్పందించి ప్రాణాలను కాపాడటం కూడా తమ బాధ్యతేనని చింతకాని రైల్వే సిబ్బంది మరోసారి చాటిచెప్పారు. నిత్యం రైల్వే ట్రాక్‌లపై ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది.. ప్రమాదాల ముప్పు పొంచి ఉన్నప్పటికీ అప్రమత్తతతో వ్యవహరిస్తూ అనేక సందర్భాల్లో ప్రయాణికులకు,ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఈ ఘటనలోనూ తమ విధి నిర్వహణకు మానవత్వాన్ని జోడించి ఓ నిండు ప్రాణాన్ని కాపాడేందుకు చూపిన చొరవపై స్థానికులు,ప్రయాణికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

కేసుల దర్యాప్తు నుంచి న్యాయస్థానాల్లో విచారణ

పూర్తయ్యే వరకు సమర్థవంతమైన పర్యవేక్షణ: అడిషనల్ డీసీపీ రామానుజం

ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమావేశం





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి కేసుల దర్యాప్తు నుంచి న్యాయస్థానాల్లో విచారణ పూర్తయ్యే వరకు సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టడం, సాక్ష్యాధారాల సమర్పణలో లోపాలను నివారించడం ద్వారా నిందితులకు శిక్షలు పడే శాతాన్ని గణనీయంగా పెంచడం డిస్ట్రిక్ట్ ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ ప్రధాన లక్ష్యమని అడిషనల్ డీసీపీ రామానుజం అన్నారు.ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు,అదనపు డీసీపీ రామానుజం అధ్యక్షతన అక్టోబర్ నెలకు సంబంధించిన ఉమ్మడి జిల్లా ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమావేశం శనివారం కోర్టు మానిటరింగ్ సిస్టమ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అక్టోబర్ నెలలో నమోదైన గ్రేవ్ అక్సిటల్ కేసులపై ప్రధానంగా సమీక్ష నిర్వహించారు. కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదల కావడానికి గల కారణాలు, దర్యాప్తులో జరిగిన లోపాలు, సాక్ష్యాధారాల సమర్పణ, సాక్షుల హాజరు తదితర అంశాలను కేసుల వారీగా క్షుణ్ణంగా పరిశీలించారు.కేసుల్లో గుర్తించిన లోపాలను సరిదిద్దుకుని, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని అదనపు డీసీపీ అధికారులకు సూచించారు. దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు,సెషన్స్ కోర్టు లైజన్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేస్తూ, కేసుల దర్యాప్తు నుంచి కోర్టు విచారణ వరకు ప్రతి అంశంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే కోర్టు కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ,సాక్ష్యాధారాల సేకరణ, కేసు రికార్డుల నిర్వహణ, సాక్షుల హాజరు, చార్జ్‌షీట్ల నాణ్యత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.సమావేశంలో డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.ఉపేందర్,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పివిడి లక్ష్మి, ఏ. ఫణి కుమార్,ఉమ్మడి జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్, సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలి

సర్పంచ్, ఉప సర్పంచ్‌కు వినతి పత్రం అందజేసిన గద్దె రామారావు



బోనకల్, నవంబర్ 21(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని గద్దె రామారావు బజారులో నెలకొన్న తాగునీటి పైప్‌లైన్, రహదారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం గద్దె రామారావు గ్రామపంచాయతీ పాలకవర్గానికి వినతిపత్రం అందజేశారు. గద్దె రామారావు బజారులో ప్రస్తుతం మిషన్ భగీరథ పైప్‌లైన్ గంగుల పుల్లయ్య ఇంటి వరకు మాత్రమే ఏర్పాటు చేశారని, అక్కడి నుంచి గద్దె రామారావు ఇంటి వరకు పైప్‌లైన్ పొడిగించి తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా గంగుల పుల్లయ్య ఇంటి వద్ద నుంచి సిమెంట్ రోడ్డు నిర్మించి స్థానికులకు రాకపోకల ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండాకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్ స్పందిస్తూ.. స్థానిక ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు తాగునీరు, రహదారుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ పెద్దలు తెల్లాకుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చొప్పకట్లపాలెంలో 30 మందికి చేయూత పింఛన్ల పంపిణీ

లబ్ధిదారులకు పంపిణీ చేసిన సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు



బోనకల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం చేయూత పింఛన్లను సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మొగిలి శివశంకర్ మాట్లాడుతూ... గ్రామంలో 37 మంది ఆన్లైన్ చేసుకోగా ఏడుగురుకు మంజూరు కాలేదన్నారు. 30 మందికి మంజూరయ్యాయని వీరికి నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం రోజున వారి బ్యాంకు ఖాతాలో పింఛను డబ్బు జమ అవుతాయని తెలిపారు. 20 మంది విడోలకు, ఆరుగురు దివ్యాంగులకు, నలుగురు ఒంటరి మహిళలకు చేయూత పింఛన్ల పత్రాలను ఇచ్చామన్నారు. భర్తలు చనిపోతే వారికి ప్రస్తుతం వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు వస్తున్నవారయితే వారి భార్యలు ఇన్ స్టాంట్ గా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మిగతా పింఛన్లు మాత్రం ప్రభుత్వం అనుమతించిన సమయాల్లో మాత్రమే ఆన్లైన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. దివ్యాంగుల విషయంలో సర్టిఫికెట్ లో 50శాతం పైన ఉండేలా చూసుకోవాలని, చేనేత కార్మికులు తప్పనిసరిగా సర్టిఫికెట్ జత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డు సభ్యులు దారెల్లి రమణమ్మ, పంచాయతీ గుమాస్తా చామర్తి స్పందన,లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ పాఠశాలలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను పాఠశాల చైర్‌పర్సన్ నిష్టాశర్మ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని, క్రీడాస్ఫూర్తి,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఉత్సాహపరుస్తూ క్రీడా పోటీలను ప్రారంభించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు,ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మండల స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం



సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి) జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సత్తుపల్లి మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో స్థానిక టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటుకుని ద్వితీయ స్థానాన్ని సాధించారని పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలో టాలెంట్ స్కూల్‌కు చెందిన ముప్పాళ కావ్య, షేక్ ఆస్పియా, నక్క జోశ్విత్ చరణ్ బృందం మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి సర్టిఫికెట్లు, షీల్డ్‌ను బహుమతిగా అందుకుంది. విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి, అవగాహన, తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించే ఇటువంటి పోటీలలో విద్యార్థులు విజయాలు సాధించడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విజేత విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ అరుణ , ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మధిరలో ఘనంగా మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

మధిర ప్రజా జ్యోతి జన విజ్ఞాన వేదిక మధిర మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వ మండల విద్యాశాఖ అధికారి మురళీమోహన్ రావు టాలెంట్ టెస్ట్‌ను ప్రారంభించారు. జన విజ్ఞాన వేదిక మధిర మండల అధ్యక్షులు మాగుంటూరి విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఏ. రవి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల విద్యాలయాలకు చెందిన పాఠశాల స్థాయి పోటీలో విజేతలైన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

విభాగాల వారీగా విజేతలు:

1. ప్రభుత్వ పాఠశాలల విభాగం
- ప్రథమ స్థానం: ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సీపీఎస్ మధిర.
- ద్వితీయ స్థానం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మడుపల్లి.
- తృతీయ స్థానం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మర్లపాడు.

2. గురుకుల విద్యాలయాల విభాగం

ప్రథమ స్థానం: మైనారిటీ గురుకుల విద్యాలయం.
ద్వితీయ స్థానం: ఎం.జే.బీ. బాయ్స్ గురుకులం, కృష్ణాపురం.
తృతీయ స్థానం: ఎం.జే.బీ. గర్ల్స్ గురుకులం, ఎర్రుపాలెం.

3.ప్రైవేట్ పాఠశాలల విభాగం
- ప్రథమ స్థానం: భరత విద్యానికేతన్.
- ద్వితీయ స్థానం: సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్.
- తృతీయ స్థానం: శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్.

ఈ సందర్భంగా మండల సీనియర్ ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, కే హేమమాలిని లు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, పరిశోధనా ఆసక్తి, సృజనాత్మక



ఆలోచనా శక్తిని పెంపొందించడంలో చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు ఈ నెల 28వ తేదీన జరగనున్న జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని తమ ప్రతిభను జిల్లా స్థాయిలో నిరూపించుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఈ. వీరయ్య, సుధాకర్, వై. కోటారెడ్డి, ఏ. రాంబాబు, శివరామకృష్ణ, సతీష్, హేమమాలిని, ఎం నాగమణి, పివి రమణమ్మ చాంద్ బేగం, విజయ భారతి, వి. వెంకటేశ్వరరావు, రఘు, సునీల్ కుమార్, హుస్సేన్, వెంకటేశ్వర్లు, రాజారావు, వెంకట నరసయ్య, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పలువురు ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలకు పునాది వేస్తూ, వారి ప్రతిభను వెలికితీసే దిశగా జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండల ప్రథమ బహుమతి

గీతాంజలి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ముదిగొండ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ముదిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో గోకినేపల్లి గీతాంజలి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. విద్యార్థులు తమ విజ్ఞానం, ప్రతిభ, ఆలోచనా సామర్థ్యంతో పోటీలో ముందంజ వేసి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక మండల ఇన్చార్జి శ్రీ బి. వెంకన్న, పాఠశాల కరస్పాండెంట్ వై. నాసరయ్య విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులను ప్రశంసించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా ధోరణి, విజ్ఞానంపై ఆసక్తి, పోటీతత్వం పెంపొందించేందుకు ఇటువంటి టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వై. నాసరయ్య మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థులు గత విద్యా సంవత్సరం కూడా మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారని, ఈ సంవత్సరం సైతం అదే విజయాన్ని పునరావృతం చేయడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. మండల స్థాయిలో నిర్వహించే వివిధ పోటీ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు వరుసగా ప్రతిభ కనబరుస్తూ ప్రథమ బహుమతులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు, ఉపాధ్యాయుల కృషికి, విద్యార్థుల పట్టుదలకు నిదర్శనమని తెలిపారు.

ప్రతి కుటుంబానికి భరోసా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఎంతో ప్రయోజనకరం

-మొదటిపేజీ తరువాయి



కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దేశం లో మొట్ట మొదటి సారిగా మన రాష్ట్రము ప్రవేశ పెట్టిన ఈ పథకం గురించి వివరించి ప్రతి డివిజన్ లో మున్సిపల్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలలో ఉచితంగా ప్రజలు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు ఆ కుటుంబానికి అండగా నిలవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఇరువురు తెలిపారు.ప్రజల సంక్షేమం, కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్గించి, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకం ప్రయోజనాలను పొందేలా సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని వారు కోరారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎం.డి. ఖాదర్ బాబా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యం వెంకటేశ్వర్లు, మాలిదు మనీష్,కొట్టే సుధాకర్, పల్లెబోయిన చంద్రం, రజనీ, శశి, ఏలూరు శ్రీను వివిధ డివిజన్ల నాయకులు కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల్లో షైన్ విద్యార్థుల ప్రతిభ

అభినందించిన షైన్ హై స్కూల్ సిబ్బంది



బోనకల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి): జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి పరీక్షలో షైన్ హై స్కూల్ విద్యార్థులు మరొకసారి వారి ప్రతిభని కనబరిచారు.. శనివారం మండల పరిధిలోని రావినూతల హైస్కూల్లో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలో మండల స్థాయిలో షైన్ హై స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు .ఈ పరీక్షలలో రక్షిత పదవ తరగతి, ఎస్.కె అర్షియా తొమ్మిదవ తరగతి, ఎస్.శ్రీ ఉపేక్ష ఎనిమిదో తరగతి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా షైన్ హై స్కూల్ కరెస్పాండెంట్ షేక్ అస్సర్ పాషా, డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపల్ ఐటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ డేగల వేలాద్రి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం... జడ్జి శ్రీనివాస్



సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి) నాల్ సా, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ, సత్తుపల్లి లీగల్ సర్వీస్ చైర్మన్, 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం,యుపిఎస్ రోడ్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి షేక్ మీరా కాసిం సాహెబ్, జూనియర్ సివిల్ జడ్జి బిఎస్ఎన్ సుమబాల హాజరయ్యారు. వారిని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శైల కుమారి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలను అమ్మటం కొనటం సేవించడం నేరమని, డ్రగ్స్ కు విద్యార్థులు బానిస అవకూడదని ఎన్డిపిఎస్ ఆక్ట్ పై విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, డ్రగ్స్ మహమ్మారి వల్ల లక్షల కుటుంబాల్లో అభివృద్ధి నశిస్తుందని, వాటి వలన నష్టమే గాని లాభం లేదని, విద్యార్థులు తమ వంతుగా తల్లిదండ్రులకు,తోటి వారికి చెప్పే డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని సూచించారు. మాధకద్రవ్యాలు అమ్మటం,కొనడం వల్ల శిక్షలు ఎక్కువగా ఉంటాయని, శిక్షలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, న్యాయవాదులు విజయకుమార్, వెంకట్రావు, మారేశ్వరరావు,విద్యార్థులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

పండుగల వేళ వలస విలేకరుల హడావుడి

-మొదటిపేజీ తరువాయి

పట్టుంచుకోని కొందరు జ్యకుఖిలు దణూ, ఘాతు ఈంజుత్తూ ్డుకల ఈజుజీర్దో౯ జుండలర్దో వ్రపత్యక్షజుజుతూ చీదీకాయూల ధీళన్ ౯ంబుల్ల ఈకరించి, వివిదీ వ్రపతికలు, చీూళ్ళ మేళ్ల చ్పపగికుంటూ ధీళాల్లు చఈుఖిన్నాహ్౯ ఆూోపణలు ఉన్నాయి. జుదిగొండ జుండలర్దోని వివిదీ వ్రపభుత్వ శ్ఖల్లో పనిచఈుఖిన్నా చీదీకాయూలకు ధీళాల్లు చఈూఖి తజుకు చీయికూలంగా జ్యాజుహరించాలని ౹తిఖిడి త్పఈుఖిన్నాహ్౯ని, ్ద;దంఖీ; ఇబ్బందులకు గురిచఖాఖిజు౯ రీత్దో ఖెదిరింపులకు దీూల్పడుతున్నాహ్౯ విజుూతలు జ్యకఖిజుజుతున్నాయి. తాజు ఏ వ్రపతికకు, ఏ చీూన్దకు పనిచఈుఖిన్నాహో ఈప్రష్టత ్ద;కుండా౯ చీదీకాయూలాు ఇబ్బందులకు గురిచఈుఖిన్నాహ్౯ ఆూోపణలు ఉన్నాయి. వ్రపతికా విలుజులాు పక్కాుపెట్టు కొందరు డబ్బుల జుఈూళ్ళకు వ్రపజీత్నిఈుఖిన్నాహ్౯ ఆూోపణలతో చీదీకాయూలు ఆందోళ్నా చ్పందుతున్నాహు. నిజ్ఞాు జున్నలిఈ్టలు వ్రపజా ఈజుఈ్యలాు ్పలుగ్దోక్చ =ఈుకుజుఈూఖి చీదీకాయూలకు, వ్రపజలకు జుద్య్౯ూదీగా పనిచఈుఖింఖీ;.. ఇ్దాంట్చ జ్యకుఖిల జ్యాజుపూాల జుల్ల ఖ్దానిక ఖ్ది;కూల వ్రపతిఖ్టో ఖ్రైతం ద్పబ్బతింటోందని పలుజుయ్ చీబ్విదాజీపడుతున్నాహు. వ్రపతికా ౯ంగం మేయతో చ్వికజుూలకు దీూల్పడ౯రిని గురిఖించి, ౯రి విజుూాలు పరిూలించాలని, ఖెదిరింపుల్ు ్ద;దా చ్వికజు జుఈూళ్ళకు దీూల్పడిఓట్లు తలిత చట్టపఖ్ఞాు చ్యాలు =ఈుకోూలని జుండల వ్రపజలు కోయతున్నాహు.



అధికారులూ.. అప్రమత్తంగా ఉండండి

బివలస వచ్చే విలేకరుల గుర్తింపు, సంస్థ వివరాలు నిర్ధారించుకోకుండా ఎవరి ఒత్తిడికీ తలొగ్గవద్దని, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఇలాంటి ఫోన్ బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల వ్యవహారాలను స్థానిక విలేకరుల దృష్టికి తీసుకురావాలని కోరుతున్నారు. పత్రికా రంగం పేరుతో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో స్థానిక విలేకరులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, నిజాయితీగా పనిచేస్తున్న జర్నలిస్టుల గౌరవానికి భంగం కలగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చెకుముకి సంబరాల్లో విద్యార్థుల ప్రతిభ

మండల స్థాయి పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విజేతలకు బహుమతులు

విద్యార్థుల ప్రోత్సాహానికి కొ డిశాన బాబురావు ట్రస్ట్ చేయూత

కల్లూరు, నవంబర్ 21: ప్రజా జ్యోతి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విజ్ఞానపరిజ్ఞానం పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. కల్లూరులోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఈ పోటీల్లో మండలంలోని 14 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఐ. పవన్ కుమార్ ప్రశ్నాపత్రాన్ని, చెకుముకి గోడపత్రికలను ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లోనూ విజయం సాధించి కల్లూరు మండలానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇటీవల ఆయా పాఠశాలల్లో నిర్వహించిన పాఠశాల స్థాయి ప్రతిభా పరీక్షల్లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులు మండల స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు చెందిన ముగ్గురు విద్యార్థులతో బృందాలుగా పోటీల్లో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కె. మనోహ్య, ఎస్.కె. సీమ, బి. నవ్య శ్రీ దుర్గా ప్రథమ బహుమతి సాధించారు. పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సి.హెచ్. తిరుమల రావు, పి. దిలీప్, శ్యామల ద్వితీయ స్థానం, చంద్రుపట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎ. స్వాతి, బి. తేజస్విని, టి. ఉష్రశ్రీ తృతీయ స్థానం సాధించారు.

ప్రైవేట్ పాఠశాలల విభాగంలో విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు ఎం. శశాంక్, టి. సీదిఖ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. బాలాజీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఆర్. సత్య, టి. తీర్థకర్, బి. లహరి





ద్వితీయ స్థానం, సెంచరీ టెక్నో స్కూల్ విద్యార్థులు కె. భవ్యశ్రీ, వి. పవిత్ర, వి. దినేష్ చంద్ర తృతీయ స్థానం సాధించారు. కాగా, కీ.శే. కొడిశాన బాబురావు స్మారక ట్రస్ట్ పేరిట ఆయన కుమారులు ఉపాధ్యాయుడు విజయ్ కుమార్, డాక్టర్ వినోద్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేయడం అభినందనీయంగా నిలిచింది. కార్యక్రమానికి పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు జొన్నలగడ్డ నాగలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలను మండల కమిటీ అధ్యక్షుడు అలెగ్జాండర్, ప్రధాన కార్యదర్శి మొగిలి రఘు ప్రకటించారు. సైన్స్ ఉపాధ్యాయులు జి. సుధీర్, ఎం. సత్యం, నేతాజీ, కె. కృపేంద్రయ్య, బి. శ్రీనివాసరావు, ఎస్.వి. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ కేసులు మరో ఇద్దరు అరెస్ట్

సి ఎస్ బి ఏసిపి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఇద్దరు నిందితులను హైదరాబాద్ కి తరలింపు

సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి) రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వి యం. బంజర్, సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రూ.549 కోట్లు రూపాయల సైబర్ క్రైమ్ కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏసిపి ప్రసాదరావు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పోలీసులు సత్తుపల్లి పట్టణానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని హైదరాబాద్ కు తరలించారు. రూ. 549. కోట్లు సైబర్ క్రైమ్ కేసులో గతంలో 57 మంది ని అరెస్టు చేసి విచారించి రిమాండ్ కు తరలించగా, తాజాగా సత్తుపల్లి పట్టణ పరిధిలోని గుడిపాడు రోడ్డుకు చెందిన బొప్పన ఖాదర్ బాబు, బొప్పన నాగ పవన్ ను శనివారం ఉదయం అదుపులోకి తీసుకొని హైదరాబాద్ సి ఎస్ బి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో రూ 549 కోట్లు సైబర్ క్రైమ్ కేసు లో 59 మంది కి చేరుకుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైబర్ క్రైమ్ కేసుల్లో సీరియస్ గా దృష్టి సాధించటంతో సత్తుపల్లి లో సైబర్ క్రైమ్ కేసు లో తాజాగా మరో ఇద్దరు అరెస్టుతో కీలక మలుపు తిరగనుంది.

చివరి తడి కోసం సీతారామ జలాలు విడుదల

-మొదటిపేజీ తరువాయి



మంత్రి తుమ్మల అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో వైరా--ఏన్కూరు, అన్నపురెడ్డిపల్లి, రామచంద్రపురం మేజర్ కాలువలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అధికారులు విడుదల చేశారు. విడుదల చేసిన నీరు ఆదివారం నాటికి మేజర్ కాలువలకు చేరుకోనుంది. తద్వారా ఆయా కాలువల పరిధిలోని పంటలకు చివరి తడి అందే అవకాశం ఏర్పడింది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విడుదల చేసిన గోదావరి జలాలను కేవలం పంటల సాగు అవసరాలకే వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. నీటిని వృథా చేయకుండా పొలాలకు అందేలా రైతులు సహకరించాలని కోరారు. చివరి తడి అందించడం ద్వారా పంటలను కాపాడి రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. రైతుల విజ్ఞప్తికి వెంటనే స్పందించి సాగునీరు విడుదల చేయించిన మంత్రి తుమ్మల నిర్ణయంపై ఆయా ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కట్టా శేఖర్ ను అభినందించిన ఆర్.జె.సి. కృష్ణ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి శనివారం స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో పి.ఆర్.టి.యు.రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కట్టా శేఖర్ ని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పై రాష్ట్ర స్థాయిలో పోరాడే అవకాశం లభించిందని, వారి సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా ముగిసిన అండర్-17 జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్





ఎర్రుపాలెం ప్రజా జ్యోతి : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామునూరులో 2 రోజులుగా నిర్వహించిన అండర్-17 జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ శనివారం ఘనంగా ముగిసింది. ఈ పోటీల్లో మొదటి బహుమతిని తిరుమలయపాలెం , ద్వితీయ బహుమతి, ఖమ్మం, మూడవ బహుమతి ఎర్రుపాలెం జట్టు, నాలుగో బహుమతిని కల్లూరు జట్టు సాధించాయి. విజేతలకు మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌కు సుమారు 250 మంది క్రీడాకారులు, 100 మంది అధికారులు హాజరయ్యారు. రెండో రోజు క్రీడాకారులకు భోజనం, మంచినీటి సదుపాయాలు కల్పించడంతో పాటు మధిర నుంచి మామునూరుకు ప్రైవేట్ బస్సుల ద్వారా రవాణా సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏమినెడి సుధాకర్ రెడ్డి, హెచ్ఎం వెంకమ్మ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జమలయ్య, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రంజాన్ కోటేశ్వరరావు, పీఆర్టీయూ అధ్యక్షుడు మదన్‌మోహన్ రెడ్డి, సర్పంచ్ పెద్దబాబు, సాహెబ్, సర్పంచ్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్



పాలేరు ఆర్.సీ నవంబర్21 ప్రజా జ్యోతి కూసుమంచి మండలం లోని పాలేరు జీళ్లచెరువు గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం దృష్ట్యా భూగర్భ జలమట్టం తగ్గిపోతుందని, అందువలన యాసంగిలో రైతులు వరి, మొక్కజొన్న వంటి పంటలు వేయవద్దని , తక్కువ నీటిని వినియోగించుకునే పెసర ,మినుము, వేరుశనగ, జొన్న వంటి స్వల్పకాలిక పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట అవశేషాలను ఎవరూ తగలబెట్టరాదని తెలిపారు , తద్వారా కలిగే అనర్థాలను గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఏఈ నవీన్ మాట్లాడుతూ యాసంగి లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని, వరి,మొక్కజొన్న వంటి పంటలను వేయరాదని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ తావుర్య గారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కరెంట్ కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. జీళ్లచెరువులో పశు వైద్యాధికారి ఉష మాట్లాడుతూ పశుగ్రాసం పెంచే రైతులకు ప్రభుత్వం నుండి ఎకరానికి 14000/- చొప్పున లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ యా గ్రామాల సర్పంచ్లు, ఏఈఓ రఘు, రవీందర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్..

సిబ్బంది పనితీరుపై సమీక్ష.. ప్రజా భద్రతకు పెద్దపీట వేయాలని ఆదేశం



తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి నవంబర్ 21: ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది పనితీరును, నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నవీకరించాలని, సమాచారాన్ని ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రహదారి నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఆన్లైన్ ప్రక్రియ పరిశీలన

సర్పంచ్ సలీమా ఖాసీం బాబు



ముదిగొండ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ముదిగొండ మండలం న్యూ లక్ష్మి పురం గ్రామం లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఆన్లైన్ ప్రోగ్రామ్ ను పరిశీలించి తగు సూచనలు ఇచ్చిన ముదిగొండ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి మాధవి , సర్పంచ్ సలీమా ఖాసింబాబు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు నజీర్ , పంచాయతీ కార్యదర్శి దేగల సురేశ్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డులు విడుదల

అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలి.

పరీక్షకు ఉదయం 10:30 గంటలకు చేరుకోవాలి

పాలేరు ఆర్.సీ నవంబర్21 ప్రజా జ్యోతి జవహర్ నవోదయ విద్యాలయం పాలేరు--ఖమ్మం జిల్లాలో 2027--28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయని ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సీహెచ్. వెంకటరమణ తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు లేదా నివాస ధ్రువీకరణ పత్రం, పరీక్షా ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్, వాటర్ బాటిల్ వెంట తీసుకురావాలని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 10:30 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, వాచ్, క్యాలిక్యులేటర్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి తీసుకురావద్దని పేర్కొన్నారు. విద్యార్థులు సూచనలు పాటిస్తూ పరీక్షకు సిద్ధం కావాలని కోరారు.

చెకుముఖి టాలెంట్ టెస్ట్ లో ఎర్రుపాలెం మండల టాపర్ గా నిలచిన శ్రీ భాస్కర.



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల స్థాయిలో జరిగిన చెక్కుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మండల పరిధిలోని మీనవోలు, శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థుల టీం (శ్రీరామ్ చంద్ర,సోమశేఖర్ రెడ్డి,త్రిషిత) టాపర్ గా ప్రథమ స్థాధిచిందని మరియు జిల్లా స్థాయి లో జరిగే టెస్ట్ కి వీరు ఎంపికైనట్లు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు తెలియజేశారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.సూర్యనారాయణ రావు ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వరరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు

ఉద్యోగానికి రాజీనామా చేసి.. పట్టభద్రుల పక్షాన పోరాటానికి సిద్ధం

--- యూనివర్సిటీ ఏర్పాటు నా ప్రధాన ఎజెండా

---పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు, నిరుద్యోగులకు అన్యాయం

---మూడేళ్లయినా కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్, పీఆర్సీ ఊసే లేదు

---గెలిపిస్తే మండలిలో మీ గొంతుకనవుతా: ఎరుకల శ్రీనివాస్ గౌడ్



ఖమ్మం అర్బన్: (ప్రజా జ్యోతి) నవంబర్: 21 ఖమ్మం: నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో సాధించుకున్న తెలంగాణలో గత పదేళ్లపాటు గడీల పాలన సాగిందని, ఉద్యమకారులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని ఖమ్మం–వరంగల్–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, వాలంటరీ రిటైర్డ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (ణఖీం) ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, జీవితాలు పణంగా పెట్టి పోరాడిన వారికి ఏమీ ఒరగలేదనే బాధతోనే తన ఉన్నతోద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగినట్లు ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్న ఖమ్మం జిల్లా, స్వరాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై వెనుకబడిపోయిందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 80 శాతం ఆదివాసీ, గిరిజన విద్యార్థులు ఉన్నప్పటికీ, వారి ఉన్నత విద్య కోసం కనీసం ఒక్క యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే ఖమ్మం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు అంశాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సకల జనులను గత పాలకులు మోసం చేశారని, బయ్యారం ఉక్కు పరిశ్రమను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఓట్లు దండుకున్న నాయకులు గెలిచాక ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు.

ఉద్యోగుల సమస్యలు, జాబ్ క్యాలెండర్‌పై పోరాటం

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ (గ్రా=జ) ప్రకటించడం లేదని, పాత పెన్షన్ విధానాన్ని (ఓ్రూా) వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మొత్తం ఉద్యోగుల్లో సగం మందికి పైగా ఔట్‌సోర్సింగ్ విధానంలోనే పనిచేస్తున్నారని, వారికి వచ్చే అరకొర వేతనాల్లోనూ దళారులు కమిషన్లు దండుకోవడం దారుణమన్నారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి, మనస్ఫూర్తిగా తనకు ఓటేసి గెలిపిస్తే శాసనమండలిలో వారి పక్షాన పోరాడే బలమైన గొంతుకనవుతానని ఆయన హామీ ఇచ్చారు.

నిస్వార్థ సేవకుడు తహశీల్దార్ మాణిక్ రావు కు ఘన సత్కారం



వేంసూరు,నవంబర్21 ప్రజాజ్యోతి సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల తహశీల్దార్ గా తక్కువ కాలంలో నిస్వార్థ సేవకుడిగా మండల ప్రజలలో మన్ననలు తెచ్చుకున్న జె.మాణిక్ రావు ఖమ్మం ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు.మాణిక్ రావు కు నాయబ్ తహశీల్దార్ గూగులోత్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో గిరిధావర్ లక్ష్మణ్,సర్వేయర్, జూనియర్ సహాయకులు సాజిద్,ధరణి ఆపరేటర్ గురవయ్య, సబార్డినేట్ శారద,నూతనంగా విధులు చేపట్టిన తహశీల్దార్ సునీత లు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.అయితే మాణిక్ రావు బదిలీ అవడం పై పలువురు ప్రజలు కన్నీరు పెట్టారు.సుపరిపాలన అందించే అధికారిని,తను పని చేస్తూ అందరితో పని చేయించే సేవకుడును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా బుగ్గ వాగు ప్రాజెక్టు భూసేకరణ చేపడతాం.

రైతులు ప్రభుత్వానికి సహకరించాలి,,

ఖమ్మం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం,,



కామేపల్లి ప్రజా జ్యోతి 21: కామేపల్లి మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ యందు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా బుగ్గబాబు ప్రాజెక్టు భూసేకరణ చేపడుతున్నామని రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఖమ్మం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి సదానందం వెల్లడించారు. మండలంలోని బుగ్గ వాగు ప్రాజెక్టు నుండి భూమి లోపల పైపులైన్ వేసి దాని ద్వారా చెరువులకు నీరు నింపడానికి పింజరమడుగు, నెమలిపురి ,గోవిందాల, పాత లింగాల ,కొమ్మిదేపల్లి. గ్రామపంచాయతీలలో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ బుగ్గ వాగు నుండి వృధాగా పోతున్న నీటిని ఈ గ్రామాల్లోని చెరువులకు మళ్లించి వాటిని నింపి రైతులకు రెండు పంటలు పండే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ మండలంలో సీతారామ ప్రాజెక్టు బుగ్గ వాగు ప్రాజెక్టు ద్వారా మండలంలోని భూములు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు భూసేకరణ లో పూర్తయిన వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని వెల్లడించారు ఈ భూసేకరణ సభలో రైతులు లేవనెత్తిన పలు అంశాలకు వారు సమాధానం చెప్పారు ఈ కార్యక్రమంలో కామేపల్లి తాసిల్దార్ శ్రీనివాసరావు ,ఎంపీడీవో సోమలాల్, ఇరిగేషన్ డి ఈ వెంకన్న నాయక్, ఆర్ ఐ క్రాంతి, ఇరిగేషన్ ఏఈ నాగయ్య, గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆయా గ్రామపంచాయతీ జిపిఓలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాహనాల తనిఖీల్లో ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం మరో ఇద్దరు నిందితులు పరారీలో

ఇన్స్పెక్టర్ సాధిక్ పాషా

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం బోనకల్ రోడ్డులో వన్ టౌన్ ఎస్సై వీరేందర్ తన పోలీస్ సిబ్బందితో కలసి నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు ఖమ్మం రూరల్ మండలం,చిన్నతండ కు చెందిన ఎస్.కె వాజిద్ ను పోలీసులు అరెస్టు చేసినట్లు ఇన్స్పెక్టర్ సాధిక్ పాషా తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.నిందితుడి నుంచి మూడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడిపై గతంలో గంజాయి విక్రయం, దొంగతనాలకు సంబంధించి పలు కేసులు ఉన్నట్లు గుర్తించారు. ఆయా కేసుల్లో జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చిన అనంతరం కూడా నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు పల్లపు వెంకటేష్, అనంతగిరి గ్రామం, సూర్యాపేట జిల్లా,చింతల నరేష్,మాతనగర్, కోదాడ, సూర్యాపేట జిల్లా, కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

జాతీయ రహదారిపై బైక్ స్టంట్లు.

యువకుడిపై కేసు నమోదు!

సోషల్ మీడియాలో వీడియోలు పోస్టులు.



పాలేరు ఆర్.సీ నవంబర్ 21ప్రజా జ్యోతి జాతీయ రహదారిపై ప్రమాదకరంగా బైక్ స్టంట్లు చేస్తూ, వాటిని వీడియోలుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్న యువకుడిపై కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి మండల పరిధిలోని జాతీయ రహదారిపై జీళ్ళ చెరువు గ్రామానికి చెందిన గోపీ హుస్సేన్ (23) ప్రమాదకరమైన బైక్ విన్యాసాలు చేస్తూ, వాటికి సంబంధించిన వీడియోలను ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా కూసుమంచి ఎస్ఐ సతీష్ యువతకు హెచ్చరికలు జారీ చేశారు. సరదా కోసం జాతీయ రహదారులపై ప్రమాదకరమైన బైక్ స్టంట్లు చేయడం, వాటిని వీడియోలుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇలాంటి విన్యాసాల వల్ల స్టంట్లు చేసే వారి ప్రాణాలతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలు సైతం ప్రమాదంలో పడతాయని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఆయన సూచించారు.